

రామచందర్‌రావును కలిసిన బాలాపూర్ లడ్డూ గ్రహీత లింగాల దశరథ్‌గౌడ్

బీజేపీ నేతలను కలిసిన బాలాపూర్ లడ్డూ గ్రహీత



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లడ్డూ అందజేస్తున్న దశరథ్‌గౌడ్, కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

చంపాపేట, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు లింగాల దశరథ్‌గౌడ్ శనివారం బాలాపూర్ వినాయకుని లడ్డూను రూ.35లక్షలకు వేలం పాటలో దక్కించుకున్న విషయం విదితమే. ఆదివారం దశరథ్‌గౌడ్ స్థానిక కార్పొరేటర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వంగా మధుసూదన్‌రెడ్డితో కలిసి బీజేపీ అగ్రనేతలు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీ ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి లడ్డూ ప్రసాదంను అందజేశారు. ఈసందర్భంగా వారు దశరథ్‌గౌడ్‌కు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

భక్తులకు, అధికార, సిబ్బందికి కృతజ్ఞతలు

మన్సూరాబాద్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి ఉత్సవాలు, అనంతరం నిమజ్జనాలు సజావుగా సాగడంలో భక్తులతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సహకారం, సేవలు అభినందనీయమని మన్సూరాబాద్ కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది సేవలను అభినందిస్తూ ఆదివారం మన్సూరాబాద్ పెద్దచెరువు వద్ద జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్బీ, పోలీసు, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బంది, అధికారులను కలిసిన ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు సమన్వయంతో రాత్రింబవళ్లు ఎలాంటి అంతరాయం, ఇబ్బంది కలగకుండా అంకితభావంతో పని చేశారన్నారు. బీజేపీ నాయకులు దామోదర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

శరన్నవరాత్రి ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

సైదాబాద్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): సైదాబాద్ మాతమైదాన్‌లోని విజయదుర్గామాత ఆలయంలో ఆదివారం శరన్నవ రాత్రి ఉత్సవాల బ్రోచర్‌ను ఉత్సవ కమిటీ చైర్మన్ మద్రకోల హరిదేశాయ్, ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ కుమార్‌ల ఆధ్వర్యంలో సభ్యులు ఆవిష్కరించారు. దేవాలయ ప్రధాన అర్చకులు, సుద్దాల లక్ష్మీనర్సింహారావు పర్యవేక్షణలో ఉత్సవాలు ఈనెల 22న ప్రారంభమై అక్టోబరు 2వ తేది వరకు జరుగుతాయని తెలిపారు. ఉత్సవాల్లో ప్రతి రోజు అమ్మవారు వివిధ అవతారాలలో కొలువుదీరనున్నారని వివరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బద్దం సమరసింహారెడ్డి, అల్లి శ్రవణ్‌కుమార్, రవిశంకర్, యాదగిరిగౌడ్, రవీందర్‌గౌడ్, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురువులను గౌరవించుకోవడం మన బాధ్యత

వనస్థలిపురం, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): గురువులను గౌరవించుకోవడం మన బాధ్యతని లయన్స్‌క్లబ్ వనస్థలిపురం అధ్యక్షుడు ఎస్.జె.ఎస్ నందకిషోర్ అన్నారు. వనస్థలిపురంలో ఆదివారం లయన్స్‌క్లబ్ వనస్థలిపురం ఆధ్వర్యంలో పలు రంగాల్లో విశేష సేవలందించిన 26మంది గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ డాక్టర్లు లేకపోతే వైద్యం లేదని, ఇంజనీర్లు లేకపోతే నిర్మాణాలు లేవని, పోలీసులు లేకపోతే శాంతి భద్రతలు లేవన్నారు. గురువులు లేకపోతే సమాజం జ్ఞానహీనం అవుతుందని, సమాజ శిల్పులైన గురువులను ప్రతి ఒక్కరూ ఆదరిస్తు వారికి తగు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గురువులను ఘనంగా సన్మానించారు. లయన్స్‌క్లబ్ వనస్థలిపురం ప్రధాన కార్యదర్శి రవీందర్, వి.కుమార్, శేషగిరిరావు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

చంపాపేట, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నీలా మధుసూదన్‌గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని 20మంది గురువులను ఘనంగా సన్మానించి మెమెంటోలను అందజేశారు. సన్మానం పొందిన వారిలో ఎం.వెంకయ్య, వి.సుధాకర్, టి.సుధాకర్, ఎస్.శ్రీనివాస్, జి.కవిత, కె.చంద్రశేఖర్, కె.మల్లేశం, దీప, కె.శంకరయ్య, వి.శ్యాంసుందర్, సీహెచ్.సత్యనారాయణ, జి.శ్రీనివాస్, అనంతస్వామి, బి.నర్సింహ, ఆర్.చంద్రశేఖర్, వినోద్‌కుమార్, సునిత, ఆషారాణి, యాదయ్య, కృష్ణయ్య తదితరులు ఉన్నారు. డివిజన్ ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షుడు కె.గణేశ్, శ్రీనివాస్, ఆంజనేయులు, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.



యాదగిరిని సన్మానిస్తున్న ఈశ్వరమ్మయాదవ్, మల్లికార్జుననగర్ కాలనీ సభ్యులు

ఉద్యోగ విరమణ సర్వసాధారణం

మన్సూరాబాద్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సర్వసాధారణమని కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ మాజీ చైర్మన్, మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ సెక్రటేరియట్‌లో అదనపు కార్యదర్శిగా విధులు చేపట్టిన మన్సూరాబాద్ మల్లికార్జున నగర్ నార్త్‌కు చెందిన డి.యాదగిరి ఉద్యోగ విరమణ వేడుకలు ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈశ్వరమ్మయాదవ్, కాలనీ సభ్యులు యాదగిరిని పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అఖిలభారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్యగౌడ్, కాలనీ అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్, మాజీ అధ్యక్షుడు నెహ్రూ, సభ్యులు మధుసూదన్‌రెడ్డి, రవికుమార్, బి.భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్, కృష్ణారావు పాల్గొన్నారు.

రిలే దీక్షలు విరమించిన సీలింగ్ పట్టా రైతులు



దీక్షకు మద్దతు తెలుపుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని అనాజ్‌పూర్‌లో వారం రోజులుగా సీలింగ్ పట్టా రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలను ఆదివారం విరమించారు. సీపీఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఏర్పుల నర్సింహ దీక్ష శిబిరాన్ని సందర్శించి వారితో దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీలింగ్ పట్టా రైతులకు పట్టా పాస్‌బుక్‌లు ఇచ్చే వరకు పలు దఫాలుగా దీక్షలు కొనసాగిస్తామన్నారు. వారం రోజులుగా రైతులు దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామంలో రైతుల సత్తా చూపిస్తామన్నారు. స్థానిక ఎన్నికలలోపు సమస్యకు పరిష్కారం చూపించాలని లేని పక్షంలో అధికార పార్టీ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సీలింగ్ పట్టా రైతుల రికార్డులను ఆన్‌లైన్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు భిక్షపతి, కావలి రాములు, మహేష్, రవి, శ్రీను, మల్లేష్, బాల్‌రాజ్, సీపీఎం నాయకులు ముత్యాలు, జంగయ్య, యాదయ్య, వెంకటేష్, లింగస్వామి పాల్గొన్నారు.



అగ్రికల్చర్‌కాలనీలో రూ.12.10 లక్షలకు లడ్డూను దక్కించుకున్న గడ్డం నవీన్‌రెడ్డి, చిన్న లడ్డూ దక్కించుకున్న లక్ష్మీజగత్‌రెడ్డి



అల్మాస్‌గూడలో శ్రీరామాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలోని వినాయకుడి లడ్డూను రూ.5,80,116కు సొంతం చేసుకున్న బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి



జిల్లెలగూడ నవయుగ యూత్ అసోసియేషన్ గణేశ్ లడ్డూను రూ.5.61లక్షలకు కైవసం చేసుకున్న నర్సింహయాదవ్



బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్‌లోని గణనాథుని లడ్డూను రూ.5,60,000లకు దక్కించుకున్న బీ.రాజేందర్‌రాజు



కొత్తపేట వాసవీకాలనీలోని గణపతి లడ్డూను రూ.5.22లక్షలకు దక్కించుకున్న రాజేంద్రప్రసాద్, కళ్యాణి దంపతులు



చంపాపేటలోని క్రికెట్ క్లబ్ వినాయకుడి లడ్డూను రూ.4.60 లక్షలకు దక్కించుకున్న దేవరశెట్టి సందీప్‌పాటిల్



నాదర్‌గుల్ బస్టాండ్ వివేకానంద యూత్ వినాయకుడి లడ్డూను రూ.3.70 లక్షలకు దక్కించుకున్న శ్రీవెంకటేశ్వర డెవలపర్స్ అధినేతలు



వనస్థలిపురం రామాలయంలోని వినాయకుడి లడ్డూను రూ.2,90,000లకు దక్కించుకున్న చరణ్‌యాదవ్, నక్షత్రయాదవ్



అల్మాస్‌గూడ వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణేశ్ లడ్డూను రూ.2,85,116కు దక్కించుకున్న ఏవైఆర్ క్రికెట్ గ్రౌండ్ ప్రతినిధులు ఏనుగు యాదిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి



కొహెడాలోని వినాయకుడి లడ్డూను రూ.2,61,000కు దక్కించుకున్న కుర్మ జయశ్రీ అంజన్న, శాలువను నల్లబోలు చంద్రశేఖర్‌రెడ్డి, దోవతిని కందాళ బిందు రంగారెడ్డి దక్కించుకున్నారు.

నిమజ్జన వేళా.. లంబోదరుడి లడ్డూ అదరహో

వేలంలో గణపతి లడ్డూలకు భలే డిమాండ్

జోన్‌బృందం, ఆంధ్రజ్యోతి : గణపతి నిమజ్జనం సందర్భంగా గేటెడ్ కమ్యూనిటీలు, అపార్టుమెంట్లు, కాలనీ అసోసియేషన్లు, పలు ఆలయాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపాల వద్ద గణనాథుడి లడ్డూలు వేలంలో రికార్డు ధరలతో భలే డిమాండ్ పలికాయి. వినాయక చవితి పర్వదినం సందర్భంగా తొమ్మిది రోజుల పాటు భక్తులచే విశేష పూజలందుకున్న విఘ్నేశ్వరుడి లడ్డూలను సొంతం చేసుకుంటే లక్ష్మీదేవి అనుగ్రహంతో పాటు భవిష్యత్తు బాగుంటుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇందులో భాగంగా ఈ ఏట గణనాథుల లడ్డూలను సొంతం చేసుకునేందుకు భక్తులు పెద్దఎత్తున పోటీపడ్డారు. దీంతో లంబోదరుడి లడ్డూలు ఎన్నడూలేని విధంగా లక్షల్లో ధరలు పలకగా వేలం పోటీల్లో సొంతం చేసుకున్నవారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



వనస్థలిపురం లక్ష్మీగణపతి ఆలయంలోని లడ్డూను రూ.2,41,000కు దక్కించుకున్న డాక్టర్ సింధురెడ్డి మోహన్‌రెడ్డి దంపతులు



చంపాపేటలోని ఎస్‌జీఆర్‌కాలనీలో జైమాత యూత్ వినాయకుడి లడ్డూను రూ.2.46 లక్షలకు దక్కించుకున్న బుచ్చిరెడ్డి



నేతాజీనగర్ శ్రీలక్ష్మీ అంబికా రెసిడెన్సీలో లడ్డూను రూ.2.16 లక్షలకు దక్కించుకున్న కొయ్యాడ మీనాక్షి, శ్రీనివాస్ దంపతులు



గుర్రంగూడ ఆదిత్యనగర్‌కాలనీ అసోసియేషన్ వారి లంబోదరుడి లడ్డూను రూ.2.07లక్షలకు కైవసం చేసుకున్న చరణ్‌కుమార్



మన్సూరాబాద్ జడ్జెస్‌కాలనీ గణనాథుడి లడ్డూను రూ.1.75లక్షలకు సొంతం చేసుకున్న కాళీవర్ధన్‌రెడ్డి, అరుణజ్యోతి దంపతులు



సత్యానగర్ హరిహర క్షేత్రంలోని లంబోదరుడి లడ్డూను రూ 1,82,700లకు దక్కించుకున్న పెంటయ్య దంపతులు



దిల్‌సుఖ్‌నగర్ షిరిడీసాయి సంస్థాన్‌లోని లడ్డూను రూ.1,82,999లకు దక్కించుకున్న సంస్థాన్ ధర్మకర్త మేడి సాయికుమార్



ఓల్డ్‌మలక్‌పేటలో రూ.1,50,000 పాటపాడి లడ్డూ అందుకుంటున్న మణికొండ వేణుగోపాల్‌రావు



గడ్డిఅన్నారం గౌడ సంఘం గణనాథుడి లడ్డూను రూ.1.50లక్షలకు కైవసం చేసుకున్న కుకునూరి శ్రీధర్‌గౌడ్



రాగాల ఎన్‌క్లేవ్ వాసవి బృందావనం గణనాథుడి లడ్డూను రూ.1,65,678కు దక్కించుకున్న పోతూరి సీతారామరాజు, సంధ్య దంపతులు



శ్రీరామహిల్స్‌కాలనీ గణనాథుడి లడ్డూను రూ.1.61 లక్షలకు దక్కించుకున్న స్నేహ హైట్స్‌కు చెందిన కుంట్ల వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న కాలనీ సభ్యులు



స్నేహపురికాలనీ యూత్ అసోసియేషన్ గణేశ్ లడ్డూను రూ. 1.55 లక్షలకు కైవసం చేసుకున్న మేక రామిరెడ్డి



వనస్థలిపురం ఆజాద్ క్రాంతి సంఘ్ వినాయకుడి లడ్డూను రూ.1,55,000లకు దక్కించుకున్న స్ఫూర్తి ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు



హయత్‌నగర్ డివిజన్ ముదిరాజ్‌కాలనీలోని గణేశ్ లడ్డూను రూ. 1,30,000లకు దక్కించుకున్న కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగం శ్రీనివాస్‌ముదిరాజ్



కుంట్లూర్ వెంకటేశ్వరకాలనీలో వేలం పాటలో లడ్డూను రూ. 2.24 లక్షలకు దక్కించుకున్న భీమిడి రామకృష్ణారెడ్డి



మాదన్నపేట గణేశ్ లడ్డూను రూ.2లక్షలకు దక్కించుకున్న బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జనపాల మధుకుమార్

ఎమ్మెల్యే మల్‌రెడ్డిని కలిసిన సుర్మాయిగూడ ప్లాట్ల బాధితులు



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి సమస్యను వివరిస్తున్న సుర్మాయిగూడ ప్లాట్ల బాధితులు

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని సుర్మాయిగూడ సర్వే నంబర్ 90, 91, 93, 94, 113, 114లోని ప్లాట్ల బాధితులు ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి తమ సమస్యను వివరించారు. 20ఏళ్ల క్రితం సదరు సర్వే నంబర్‌లో శ్రీ సాయిమిత్ర హౌసింగ్ కార్పొరేషన్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అప్పటి గ్రామ పంచాయతి అనుమతితో లేఔట్ చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఆ లేఔట్‌లో వందల సంఖ్యలో ప్లాట్లు అమ్మకాలు, కొనుగోలు జరిగాయని తెలిపారు. తామంత కూడా లక్షల రూపాయలు వెచ్చించి అందులో ప్లాట్లు కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యేకు తెలిపారు. కాగా మూడు రోజుల క్రితం లేఔట్‌లోని ఓ సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉన్నదంటూ అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ అధికారులు వచ్చి సుమారు 175 ప్లాట్ల హద్దు రాళ్లను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి అని చెబుతున్న సర్వే నంబర్ రిజిస్ట్రేషన్ కూడా అయిందన్నారు. పిల్లల భవిష్యత్ కోసమని రూపాయి రూపాయి కూడబెట్టి ప్లాట్లు కొనుక్కున్నామని 20ఏళ్ల తర్వాత ప్రభుత్వ భూమి పేరుతో ప్లాట్లను తొలగించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఎలాగైనా తమకు న్యాయం చేయాలని ప్లాట్ల బాధితులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, ప్లాట్ల బాధితులు చక్రపాణి, రమేష్‌గౌడ్, తాటిపల్లి శ్రీనివాస్‌గౌడ్, శేఖర్, సంతోష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై రావి నారాయణరెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలి



హయత్‌నగర్‌లో రావి నారాయణరెడ్డి చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): నగరంలోని ట్యాంక్‌బండ్‌పై తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్రాచారి, ముత్యాల యాదిరెడ్డి డిమాండ్ చేశారు. రావినారాయణరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కుంట్లూర్ ఆర్‌ఎన్‌ఆర్‌కాలనీ సీపీఐ కార్యాలయంలో ఆర్‌ఎన్‌ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపించి తెలంగాణ ప్రాంతం నుంచి నిజాం పారిపోయేలా చేయడంలో నారాయణరెడ్డి పాత్ర మరువలేనిదన్నారు. నిజాంపాలన నుంచి 3వేల గ్రామాలకు విముక్తి కల్పించి, పది లక్షల ఎకరాల భూములను పంచిన ఘనత సాయుధ పోరాటానికే దక్కుతుందన్నారు. యువతకు రాజకీయాల్లో అవకాశాలు ఇవ్వడం కోసం స్వచ్ఛందంగా రాజకీయాల నుంచి విరమణ తీసుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. నేటి యువతకు ఆయన చరిత్ర, గొప్పతనం తెలుసుకునేలా పాఠ్యపుస్తకాలల్లో జీవిత చరిత్ర చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వచ్చే ఏడాది వర్ధంతి నాటికి ఆయన విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్‌నాయక్, సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహ, అరుణ, నవనీత, ప్రసాద్, నర్సింహ, యాదగిరి, సైదులు, గోపీ, సుధాకర్ పాల్గొన్నారు.

హయత్‌నగర్ : రావి నారాయణరెడ్డి 34వ వర్ధంతి వేడుకలను సీపీఐ హయత్‌నగర్ మండల కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రావి నారాయణరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి నారాయణరెడ్డి అని కొనియాడారు. రజాకార్ల ఆగడాలను అరికట్టడానికి గెరిల్లా దళాలను ఏర్పాటు చేసిన నాయకుడని అన్నారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి శోభన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వంశీవర్ధన్‌రెడ్డి, నాయకులు కర్నె సుజాత, కృష్ణ, నాగరాజు, సరిత, సురేందర్, అరుణ, పారిజాత, సౌజన్య, యమున పాల్గొన్నారు.



ద్వారబంధనం చేసిన కొత్తపేటలోని అష్టలక్ష్మీ ఆలయం

చంద్రగ్రహణం నేపథ్యంలో ఆలయాలు మూసివేత

చంపాపేట, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): సంపూర్ణ చంద్రగహణం కారణంగా కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ దేవస్థానంలోని ఆలయాలను అర్చకులు ఆదివారం స్వామి వారికి మహాహారతి సమర్పించి ఉదయం 11గంటలకు ద్వార బంధనం నిర్వహించారు. తిరిగి సోమవారం ఉదయం ఆలయ సంప్రోక్షణ, అభిషేకం అనంతరం ఉదయం 9గంటలకు భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు ఆలయ ఈవో ఎస్.లావణ్య తెలిపారు.

కొత్తపేట: చంద్రగ్రహణం నేపథ్యంలో ఆలయాలు ఆదివారం 11 గంటలకు మూసివేశారు. స్నేహపురికాలనీలోని పద్మావతీ గోదాసమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలోని ప్రధాన వేంకటేశ్వరాలయం, విజయ వినాయకస్వామి, విశాలాక్షీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వర ఆలయం, అయ్యప్పస్వామి ఆలయం, ప్రసన్నాంజనేయస్వామి ఉపాలయాలను మూసివేశారు. అదేవిధంగా ఎస్ఆర్ఎల్‌కాలనీలోని శ్రీరామ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం, కొత్తపేట పురాతన భక్తాంజనేయస్వామి ఆలయం, ఎస్బీహెచ్‌కాలనీలో, సత్యానగర్ కాలనీల్లో గల ఆలయాల సముదాయం హరిహరక్షేత్రంలోనూ ఆలయాలను మూసి ఉంచారు. సోమవారం ఆలయాల్లో సంప్రోక్షణ తర్వాత యథావిధిగా స్వామివార్లకు పూజలు కొనసాగుతాయి.



మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ మూసారాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ నాయకుడు గొట్టిపర్తి శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు సుధీర్‌గౌడ్, రాజుగౌడ్ తదితరులు - చాదర్‌ఘాట్, ఆంధ్రజ్యోతి

సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌కు పోటెత్తిన విగ్రహాలు

● ప్రశాంతంగా ముగిసిన సామూహిక నిమజ్జనం

దిల్‌సుఖ్‌నగర్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌కు ఈ ఏడాది నిమజ్జన విగ్రహాలు పోటెత్తాయి. వేలాది విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు సరూర్‌నగర్ చెరువుకు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడింది. గత సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది సుమారు 2వేలు విగ్రహాలు అధికంగా నిమజ్జనం చేశారు. ఆదివారం చంద్రగ్రహణం ఉన్న నేపథ్యంలో దాదాపు అన్ని చోట్ల విగ్రహాలను శనివారం రోజే నిమజ్జనం గావించారు. మిగిలిపోయిన విగ్రహాలను కూడా ఆదివారం నిమజ్జనం చేశారు. నవరాత్రుల 3వ రోజు నుంచి 11వ రోజుకు సుమారు 5,737 విగ్రహాలు నిమజ్జనమైనట్లు సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి వెల్లడించారు. ప్రశాంత వాతావరణంలో సామూహిక నిమజ్జనం ముగియడంతో అన్ని శాఖల అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

చంపాపేట : హస్తినాపురం డివిజన్‌లోని శ్రీరమణకాలనీ పేజ్-1లో వినాయక నవరాత్రులను పురస్కరించుకొని మట్టి గణపయ్యకు కాలనీలోనే నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాలనీలో నీటికుంటను ఏర్పాటు చేసి మంచినీటితో నింపారు. గణపతిని ఊరేగింపుతో తీసుకెళ్లి నిమజ్జన కార్యక్రమాన్ని అట్టహాసంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, కాలనీ ప్రతినిధులు సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బాలాజీరావు, ప్రశాంత్, కృష్ణమూర్తి, రాజశేఖర్, సత్యనారాయణరెడ్డి, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.



శ్రీరమణకాలనీ పేజ్-1లో మట్టి గణపతిని కొలనులో నిమజ్జనం చేస్తున్న కాలనీ ప్రతినిధులు, భక్తులు